వీధుల్లో తిరుగుతూ.. సమస్యలపై ఆరా తీస్తూ..

- పైడిమడుగులో ఎమ్మెల్యే సంజయ్ పర్యటన



పైడిమడుగులో ప్రజల యోగక్షేమాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల

కోరుట్ల, ఫిబ్రవరి 27: గుడ్ మార్నింగ్ కోరుట్ల కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని పైడిమడుగులో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పర్యటించారు. ఈసందర్భంగా గ్రామంలోని వీధుల్లో తిరుగుతూ ప్రజల సమస్యలపై ఆరా తీశారు. ప్రజల యోగక్షేమాలు తెలుసుకున్నారు. పారిశుధ్య పనుల నిర్వహణ, ఇతర పెండింగ్ సమస్యలపై స్థానికులతో మాట్లాడారు. పలువురు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ డాక్టర్ సంజయ్‌ను సంప్రదించగా వైద్య సేవలు అందించారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు గుడ్ మార్నింగ్ కోరుట్ల కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సమస్యలు ఉంటే నేరుగా సంప్రదించాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, సహకార సంఘం అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు, గ్రామాధ్యక్షుడు సంజీవరెడ్డి, నాయకులు సురేందర్‌రావు, ప్రదీప్, గోపాల్, రామ్, తుక్కారాం, శివకుమార్, లక్ష్మీ, దేవయ్య, నర్సయ్య, రవి, సుదర్శన్, తదితరులున్నారు.

శరణు శరణు మల్లన్న..

- అగ్నిగుండంలో నడిచి మొక్కులు చెల్లించుకున్న భక్తులు

అగ్నిగుండంలో నడుస్తున్న భక్తులు

మల్లాపూర్, ఫిబ్రవరి 27: మండలంలోని రత్నాపూర్ గ్రామంలోని శ్రీమల్లికార్జునస్వామి జాతర ఉత్సవాలు వైభవంగా జరిగాయి. మంగళవారం ఆలయ ప్రధాన అర్చకుడు శివకుమార్ ఆధ్వర్యంలో అభిషేకం, హారతి, మల్లన్నస్వాములు ఇరుముడి, నాగవెల్లి తదితర పూజలను నిర్వహించారు. వేకువజామున భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి అగ్నిగుండంలో నడిచి మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఇక్కడ అధికారులు, ప్రజాప్రతినిధులు, వీడీసీ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319447-All
PLOT FOR SALE
★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892
NAME CHANGE
★Polu Sharada Vani, D/o. Polu Shankaraiah (Before Marriage) changed my name as Swargam Vani W/o Swargam Naresh (after marriage) Huzurabad Dist, Karimnagar T.S. Hence forth I shall be called as Swargam Vani W/o Swargam Naresh All purpose.
NTK-317481
CHANGE OF NAME
★I, VANGA SHEKHAR, R/o. H.No. 5-10, Mogilipet, Mallapur, Jagityal District-505 331, TS. Changed My Name as VANGA RAJASHEKAR S/o. Vanga Laxmi Rajam.
NT-311630
★I, MOHAMMED ABDUL RAHAMAN, R/o. 7-2-1014, Mankammathota, Karimnagar, TS, have Changed My Name as MOHAMMED ABDUL RAHMAN, S/o. Mohd Abdul Raoof.
NT-311630
★I, CHALLA BHAGYAVVA, W/o. Challa Balreddy, R/o. 3-84/39, Bandankal, Rajanna Sircilla, TS, have Changed My Name as CHALLA BHAGYALAXMI, W/o. Challa Balreddy.
NT-311630
★I, MOHAMMED ALI (Also Known as) MOHAMMED ALI ABDUL, R/o. 5-6-247/1, Sutharipet, Jagityal, TS. I have Changed My Name as MOHAMMED MOHAMMED ALI S/o. Mohammed Abdul Ali.
NT-311630
★I, KOYA SUMA, D/o. Koya Laxman, R/o. 1-49, Nagulapeta, Korutla, Jagityal, TS. I have Changed after Marriage My Name as DATURKA SUMASRI, W/o. Daturka Nagaraju.
NT-311630
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

మార్కెట్‌లో పసుపు ధరలు

మెట్‌పల్లి, ఫిబ్రవరి 27 : మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం పసుపు ధరలు స్వల్పంగా తగ్గాయి. పసుపు కాడి క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.13,019, కనిష్ఠంగా 5,016, పసుపు గోళ క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.12,006, కనిష్ఠంగా రూ.5,600, పసుపు చూర క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.10,333, కనిష్టంగా రూ.7 వేలు ధర పలికింది. మార్కెట్లో ఈనెల 27 వరకు 4,246 క్వింటాళ్ల పసుపును కొనుగోళ్లు జరిగినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాలు

సారంగాపూర్, ఫిబ్రవరి 27 : బీర్‌పూర్ మండలంలోని తాళ్లధర్మరంలో ఎల్లమ్మతల్లి బోనాల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తనయుడు రాంచంద్రారెడ్డి, సోదరుడు బాలకృష్ణారెడ్డి, నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మసర్తి రమేశ్, వైస్ఎంపీపీ బల్మూరి నారాయణరావు, విండోవైర్మన్ నవీన్ రావు, నాయకులు గుడిసె జితేందర్, జోగిరెడ్డి, సుభాష్, రమేశ్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

నూతన నియామకం

మెట్‌పల్లి, ఫిబ్రవరి 27 : బీసీ సంక్షేమ సంఘం కోరుట్ల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా వెంకటనర్సింగరావు, మెట్‌పల్లి డివిజన్ అధికార ప్రతినిధిగా ప్రతాప్, ఇబ్రహీంపట్నం మండల ఉపాధ్యక్షుడిగా సత్యనారాయణ నియమితులయ్యారు. ఈమేరకు జిల్లా బీసీ సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మంగళవారం నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మెల శంకర్, మాచర్ల సదానందం, రాజు, శేఖర్, గంగోని సురేశ్, నాగరాజు పాల్గొన్నారు.

ఎంపీ బండి సంజయ్‌పై ఫిర్యాదు

మేడిపల్లి/కథలాపూర్, ఫిబ్రవరి 27 : మేడిపల్లి, కథలాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఎంపీ బండి సంజయ్‌కుమార్‌పై కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఇక్కడ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఆలయానికి విరాళం

కొడిమ్యాల, ఫిబ్రవరి 27 : మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వర ఆలయ మిగులు పనులకు గ్రామానికి చెందిన నాంపల్లి సూర్యప్రకాశ్–మంజు దంపతులు రూ.25 వేల 116 నగదును మంగళవారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి నాగరాజు రమేశ్‌కు తీర్థప్రసాదాలు అందజేశారు.

పారిశుధ్యంపై దృష్టి సారించాలి

రాయికల్, ఫిబ్రవరి 27 : రాయికల్ పట్టణంలో కొన్ని రోజులుగా పారిశుధ్య వాహనాలు తిరగక పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ప్రత్యేక దృష్టి సారించాలని బీఆర్ఎస్ నాయకుడు అనిల్ మున్సిపల్ చైర్మన్ హన్మాండ్లుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు.

కొండగట్టు ఆలయంలో భక్తుల రద్దీ

మల్యాల, ఫిబ్రవరి 27 : ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధానంలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది. ఇక్కడ ఆలయ ఈవో వెంకటేశం, తదితరులు ఉన్నారు.

సమస్యల ఏకరువు

- కాంగ్రెస్ హామీలన్నీ లోక్‌సభ ఎన్నికలకు ముందే అమలు చేయాలి
- జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత
- అధికారులు ప్రొటోకాల్ ప్రాతిపదికన పనిచేయడం లేదు..: కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్
- జడ్పీ సర్వసభ్య సమావేశం

మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాల, ఫిబ్రవరి 27 : జిల్లాలో అన్ని రంగాల్లో సమస్యలు తాండవిస్తున్నాయని, తాగు, సాగు నీళ్లులేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని జగిత్యాల జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పద్మనాయక మినీ కల్యాణమండపంలో జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత అధ్యక్షతన జడ్పీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. పాత ప్రభుత్వంలో ఉన్న మంచి పథకాలను అలాగే కొనసాగించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గారెంటీలను పార్లమెంట్ ఎన్నికలకు ముందు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మత్స్య శాఖ సమీక్షలో కొడిమ్యాల జడ్పీటీసీ పునుగోటి ప్రశాంతి మాట్లాడుతూ, గత ప్రభుత్వం అందించిన ఉచిత చేపపిల్లల పంపిణీలో భాగంగా, చిన్న చేపపిల్లల్ని పంపిణీ చేయడం వల్ల, మత్స్యకారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయమై మత్స్యశాఖ అధికారి మాట్లాడుతూ, చిన్న చేపపిల్లల్ని వాపస్ పంపి మళ్లీ కొత్త వాటిని తెప్పించి పంపిణీ చేశామన్నారు. జిల్లా అటవీశాఖ అధికారి వెంకటేశ్వర్ మాట్లాడుతూ, అటవీశాఖలో చాలా మార్పు వచ్చిందని, హరితహారం పథకం వల్ల జిల్లాలో అటవీ సంపద పెరిగిందన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ, మెట్‌పల్లి నియోజకవర్గంలో కేసీఆర్ తండాలో విద్యుత్ కనెక్షన్ల కోసం ప్రజలు డీడీలు కట్టి చాలా రోజులుగా ఎదురు చూస్తున్నారని, వారికి కనెక్షన్ల విషయంలో అధికారులు చొరవ తీసుకోవాలని అధికారులకు సూచించగా, ప్రత్యేక చొరవ తీసుకుంటానన్నారు. డీఈవో జగన్మోహన్ విద్యాశాఖపై మాట్లాడగా, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ, మెట్‌పల్లి పట్టణంలో ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు గణితం 20 శాతం సిలబస్ పూర్తి కాలేదని, 20 రోజుల్లో పరీక్షలు ఉన్నాయని, వారు ఏం రాస్తారని డీఈవోను ప్రశ్నించారు. విద్యాధికారి మాట్లాడుతూ పాఠశాలలో గణితం చెప్పే ఉపాధ్యాయుడు అందుబాటులో లేడని, అందుకే ఈ సమస్య వచ్చిందన్నారు. డిసెంబర్‌లో ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిప్పటి నుంచి చెబుతున్నానని, అయినా స్పందించలేదని, కలెక్టర్ చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కలెక్టర్ యాస్మిన్ భాషా మాట్లాడుతూ, ఇలాంటి విషయంలో తనకు చెప్పినా ప్రధానోపాధ్యాయుడితో మాట్లాడేవాడినని, సమస్యను పరిష్కరించడానికి అవకాశం ఉండేదన్నారు. ఇప్పటికైనా గణిత ఉపాధ్యాయుడితో ప్రత్యేక తరగతులు నడిపించాలని కలెక్టర్‌కు సూచించారు. వైద్యశాఖ సమీక్షలో దావ వసంత మాట్లాడుతూ డీఎంహెచ్‌వో జడ్పీ సర్వసభ్య సమావేశానికి హాజరు కాలేదని, సమీక్షలో ఎవరు సమాధానం చెపుతారని ప్రశ్నించారు. రాయికల్ జడ్పీటీసీ అశ్వినీజాదవ్ మాట్లాడుతూ, జిల్లా దవాఖానకు వెళ్తే అక్కడ వైద్యులు, సిబ్బంది ఉండడం లేదన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ దవాఖానలో వైద్యులకు సంబంధించిన వివరాలతో ఫ్లెక్సీని ఏర్పాటు చేయాలని సూచించారు. కోరుట్ల ఎమ్మెల్యే మాట్లాడుతూ, కోరుట్ల దవాఖానలో డయాలసిస్ కేంద్రంలో అదనపు యంత్రాల ను పెట్టించాలని కోరగా, కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి అధికారులకు లేఖ రాశానని, వెంటనే ఏర్పాటు చేసేలా చూస్తానన్నారు. మెట్‌పల్లి ఎంపీపీ మారుసాయి రెడ్డి మాట్లాడుతూ, మండలంలో వీవోఏ చేసిన నిర్వాకం వల్ల మహిళా సంఘాల సభ్యుల బ్యాంక్ అకౌంట్లను ఫ్రీజ్ చేశారని, ఈ సమస్యను పరిష్కరించాలని కోరగా, కలెక్టర్ స్పందిస్తూ బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడానని, తప్పకుండా పరిష్కరిస్తానన్నారు. మిషన్ భగీరథ సమీక్షలో మాట్లాడుతూ రాబోయే వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను దావ వసంత, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కోరారు. అధికారులు ప్రొటోకాల్ ప్రాతిపదికన పనిచేయడం లేదని సంజయ్ కల్వకుంట్ల కలెక్టర్‌కు ఫిర్యాదు చే శారు. తన నియోజకవర్గంలోని అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ విషయంలో స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వడం లేదని, దీనికి సంబంధించి వంద ఫొటోలు చూపిస్తానని తెలిపారు. ఈవిషయంలో ప్రజాప్రతినిధులకు సమా చారం అందిస్తున్నామని, ఒకవేళ అధికారులు తప్పుచేస్తే మెమో లు జారీ చేస్తామన్నారు. అనంతరం సర్వసభ్య సమావేశానికి తొలిసారిగా వచ్చిన కోరుట్ల ఎమ్మెల్యేను జడ్పీటీసీలు, కలెక్టర్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, అలాగే జడ్పీ సీఈవో గౌతం రెడ్డి, డిప్యూటీ జడ్పీ సీఈవోలను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లాలోని జడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్

సమావేశానికి హాజరైన సభ్యులు

నేడు మున్సిపల్ చైర్మన్ ఎన్నిక

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 27: జగిత్యాల మున్సిపల్ చైర్మన్ ఎన్నిక బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు జరుగనుంది. 2020 మున్సిపల్ ఎన్నికల్లో 48 వార్డులకు 35 వార్డులను బీఆర్ఎస్ కైవసం చేసుకోగా మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బోగ శ్రావణి, వైస్ చైర్మన్‌గా గోలి శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. కొన్ని అనివార్య కారణాల వల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి బోగ శ్రావణి 2023 జనవరిలో రాజీనామా చేయగా వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ ఇన్‌చార్జి మున్సిపల్ చైర్మన్‌గా కొనసాగారు. రాష్ట్ర ఎన్నికల సంఘం చైర్మన్ పదవికి ఎన్నిక నిర్వహించాలని నోటీసులు జారీచేసింది. కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా ఆదేశాల మేరకు బుధవారం మున్సిపల్ చైర్మన్ పదవికి ఎన్నిక జరుగనుంది. ఎక్కువ మొత్తంలో వార్డు కౌన్సిలర్లను గెలుచుకొన్న బీఆర్ఎస్ పార్టీ చైర్మన్ పదవిని దక్కించుకోనుంది.

జగిత్యాల రూరల్ ఎంపీపీ ఎంపిక

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 27 : జగిత్యాల రూరల్ మండల ఎంపీపీ ఎన్నికను బుధవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉదయం 11గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి మధన్‌మోహన్ పేర్కొన్నారు. 2019లో ఎన్నికలు నిర్వహించగా బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి రూరల్ ఎంపీపీగా చల్‌గల్ గ్రామానికి చెందిన ఎంపీటీసీ గాజర్ల గంగారాజం గౌడ్ ఎంపికయ్యారు. వైస్ఎంపీపీగా పాలెపు రాజు ఎన్నికయ్యారు. కాగా 2021లో కరోనా బారినపడి ఎంపీపీ గాజర్ల గంగారాం గౌడ్ మృతి చెందాడు. దీంతో తాత్కాలిక ఎంపీపీగా వైస్ఎంపీపీ పాలెపు రాజుకు అదనపు బాధ్యతలు అప్పగించారు. కాగా, ఇటీవల రూరల్ ఎంపీపీ స్థానం భర్తీ చేయాలని ప్రభుత్వం నుంచి నోటిఫికేషన్ రాగా బుధవారం ఎంపీపీ ఎన్నిక నిర్వహించనున్నారు. కాగా బీఆర్ఎస్ మళ్లీ ఎంపీపీ పదవిని కైవసం చేసుకోనుంది.

జడ్పీ సీఈవోకు విప్ పత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు



విప్ జారీ అధికార పత్రాన్ని అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జగిత్యాల అర్బన్, ఫిబ్రవరి 27 : జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నిక నేడు జరుగనున్న నేపథ్యంలో విప్ పత్రాన్ని బీఆర్ఎస్ నాయకులు జగిత్యాల జడ్పీ సీఈవో, చైర్‌పర్సన్ ఎన్నికల అధికారి గౌతంరెడ్డికి మంగళవారం అందజేశారు. బీఆర్ఎస్ సభ్యులకు విప్ జారీ అధికారాన్ని బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌కు అప్పగించిన నేపథ్యంలో సంబంధిత పత్రాన్ని బీఆర్ఎస్ నాయకులు జగిత్యాల చైర్‌పర్సన్ ఎన్నికల అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గట్టు సతీశ్, అల్లాల ఆనందరావు, వొల్లెం మల్లేశం, దావ సురేశ్, నీలి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల రూరల్ మండల ఎంపీపీ ఎన్నికకు బీఆర్ఎస్ విప్ జారీ

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 27 : జగిత్యాల రూరల్ మండల ఎంపీపీ ఎన్నిక బుధవారం జరుగనుండడంతో ఎంపీపీ ఎన్నిక విషయంలో బీఆర్ఎస్ మండల పరిషత్ సభ్యులకు విప్ జారీ కోసం బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు ఆథరైజ్డ్ లెటర్ అందించారు. ఈ పత్రాన్ని ఎన్నిక అధికారి మధన్‌మోహన్ అడిషనల్ డీఆర్‌డీఏకు మంగళవారం బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రూరల్ మండలాధ్యక్షుడు బాల ముకుందం, ప్యాక్స్ చైర్మన్ మైపాల్ రెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు దావ సురేశ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

మల్లాపూర్, ఫిబ్రవరి 27: మొగిలిపేట గ్రామంలోని శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఆలయంలో హోమం, కుంకుమపూజ, తదితర ప్రత్యేక పూజలను చేశారు. టీపీసీసీ డెలిగేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్‌రావు హాజరై పూజలు చే శారు. ఇక్కడ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నాగేంద్ర సహిత మానసాదేవి ప్రాణప్రతిష్ఠ

కోరుట్ల, ఫిబ్రవరి 27: పట్టణంలోని శ్రీ సత్య అభయాంజనేయస్వామి ఆలయ ఆవరణలో నాగేంద్రసహిత మానసాదేవి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం పుట్ట వద్ద నాగదేవతకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు సర్వీస్‌లు పెంచాలని డీఎంకు వినతి

గొల్లపల్లి, ఫిబ్రవరి 27 : గొల్లపల్లి మండలం మీదుగా ధర్మారం నడిచే టీఎస్ ఆర్టీసీ బస్సు సర్వీస్‌లు పెంచాలని మంగళవారం జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ సునీతకు లక్ష్మీపూర్ ఎంపీటీసీ లావన్య జలపతి వినతి పత్రం అందించారు. త్వరలోనే తగ్గించిన పల్లెవెటుగు బస్సు ట్రిప్‌లను పునరుద్ధరించాలని కోరారు.

కోరం లేక వాయిదాపడ్డ మండల సర్వసభ్య సమావేశం

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 27 : ఇబ్రహీంపట్నం మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదాపడ్డట్టు ఎంపీపీ జాజాల భీమేశ్వరీ మంగళవారం తెలిపారు. ఉదయం 10.30కు ప్రారంభం కావాల్సిన సర్వసభ్య సమావేశానికి 12గంటల వరకు సభ్యులు రాలేదు. 12 మంది సభ్యులకు ఎంపీపీ, వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, కోజన్‌కొత్తూర్ ఎంపీటీసీ బోనగిరి రాజు హాజరయ్యారు. మిగతా తొమ్మిది మంది సభ్యులు హాజరుకాకపోవడంతో సమావేశం వాయిదా వేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

రాళ్లవాగు ప్రాజెక్టు కుడికాలువను పరిశీలించిన ఎస్ఈ

కథలాపూర్, ఫిబ్రవరి 27 : మండలంలోని భూషణరావుపేట శివారులో రాళ్లవాగు ప్రాజెక్టు కుడికాలువకు గండి పడిన స్థలాన్ని నీటిపారుదలశాఖ కరీంనగర్ ఎస్ఈ శివకుమార్, ఈఈ అమరేందర్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచనల మేరకు అధికారులు కాలువకు పడిన గండిని, భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా కాలువకు చేయాల్సిన మరమ్మతులను పరిశీలించారు. కాలువను త్వరగా మరమ్మతులు చేయాలని స్థానిక రైతులు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో డీఈ ప్రశాంత్, కమ్మర్‌పెల్లి ఏఈ శేఖర్, నాయకులు వాకిటి రాజారెడ్డి, గడ్డం చిన్నారెడ్డి, స్వామిరెడ్డి ఉన్నారు.

పట్టువదలని పంచాయతీ కార్యదర్శులు

- అధికారుల అదేశాలు బేఖాతర్
- రెండు మేజర్ పంచాయతీల్లో ఎక్కడి సమస్యలు అక్కడే
- ఇబ్బందుల్లో ప్రజలు

నాచుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం

కొడిమ్యాల, ఫిబ్రవరి 27 : మండలంలోని మేజర్ పంచాయతీలయిన కొడిమ్యాల, నాచుపల్లి పంచాయతీ కార్యదర్శులు తమ పట్టు వదలడం లేదు. కలెక్టర్ బదిలీ చేసినప్పటికీ, జిల్లా డీపీవో చెప్పినా వినడం లేదు. వివరాల్లోకి వెళ్లితే.. ఫిబ్రవరి 17, 2024న కలెక్టర్ జిల్లాలోని వివిధ మండలాల పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కొడిమ్యాల కార్యదర్శిని పెగడపల్లికి, నాచుపల్లి కార్యదర్శిని పెగడపల్లి మండలం నాంచర్లకు బదిలీ చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కొడిమ్యాల ఎంపీడీవో స్వరూప ఈనెల 21న ఇద్దరు పంచాయతీ కార్యదర్శులను కొడిమ్యాల నుంచి రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం కొడిమ్యాల కార్యదర్శిగా మండలంలోని తిర్మలాపూర్ కార్యదర్శి కొమురయ్య కొడిమ్యాల కార్యదర్శిగా బాధ్యతలు తీసుకున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పెగడపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి మండలంలోని నాచుపల్లిలో విధుల్లో చేరాల్సి ఉంది. ఇప్పటివరకు విధుల్లో చేరలేదు. కొడిమ్యాల కార్యదర్శి కొమురయ్యకు రికార్డులు అప్పగించలేదు. ఇద్దరు కార్యదర్శులు వారికి కేటాయించిన పంచాయతీల్లో లేక జిల్లా డీపీవో కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సి ఉండగా 10 రోజులు ఆయినప్పటికీ ఇప్పటి వరకు చేయలేదు. కొడిమ్యాల మండల పరిషత్ కార్యాలయం నుంచి వీరి ఫిబ్రవరి నెలకు సంబంధించిన శాలరీని ఫిబ్రవరి 21 వరకు మాత్రమే అధికారులు చేసి పంపించారు. కొడిమ్యాల, నాచుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాలకు ప్రజలు వివిధ దరఖాస్తుల కోసం వచ్చి తిరిగి వెళ్తున్నారు. గ్రామాల్లో సర్పంచుచ్‌లు లేనందున పంచాయతీల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. మండలంలోనే రెండు మేజర్ పంచాయతీల్లో కార్యదర్శులు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రెండు పంచాయతీల్లో నూతనంగా నిర్మించుకునే ఇండ్ల అనుమతులు తదితర పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ విషయమై జిల్లా డీపీవో దేవరాజ్‌ను వివరణ కోరగా వారిద్దరిని తన దగ్గరుకు వచ్చి రిపోర్ట్ చేయాలని ఫోన్ ద్వారా సమాచారం అందించానని ఇప్పటివరకు రాలేదన్నారు. ఉన్నతాధికారులు ఎక్కడ విధులు నిర్వహించమంటే అక్కడే విధులు నిర్వహించాలన్నారు. బుధవారం రాకపోతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

మల్లన్న పట్నాలకు ఆహ్వానం

మారేడుపల్లిలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

వెల్గటూర్, ఫిబ్రవరి 27 : ఎండపల్లి మండలంలోని మారేడుపల్లిలో నేటి నుంచి నిర్వహించే అంబటి మల్లన్న స్వామి పట్నాలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు పిరమిడ్ సభ్యుల ఆత్మీయ సన్మానం

మారుతీనగర్, ఫిబ్రవరి,27 : మెట్‌పల్లి పట్టణంలోని కళానగర్‌లో గల శ్రీ సాయి దత్త పిరమిడ్ సేవాదళ్ కేంద్రం మండల కన్వీనర్ నారోజు రమాదేవి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్లకు మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి ధ్యానమండలి పుస్తకాన్ని బహూకరించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పిరమిడ్ సభ్యుల